సాక్షి ఏలూరు

బుధవారం ׀ 22 ׀ ఫిబ్రవరి ׀ 2023



మాతృభాషను ప్రేమిద్దాం

తాడేపల్లిగూడెం: మాతృభాషను ప్రేమిద్దామని నిట్ రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి అన్నారు. మంగళవారం నిట్‌లో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.



మద్ది అంజన్నకు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్: మద్ది ఆంజనేయ స్వామి క్షేత్రాన్ని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిత్రలేఖనంలో ప్రతిభ



తణుకు అర్బన్: నెల్లూరులో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో తణుకు శ్రద్ధ మల్టీ కేంద్ర చిన్నారులు బంగారు పతకాలు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ సీహెచ్‌వై ఎన్ లక్ష్మి తెలిపారు.

న్యూస్‌రీల్

175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యం



మీడియాతో మాట్లాడుతున్న వంక రవీంద్రనాథ్

తణుకు: శాసనమండలి నిర్ణయాలతో మరింత సమర్థవంతంగా పరిపాలన చేపట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి వంక రవీంద్రనాథ్ పేర్కొన్నారు. మంగళవారం తణుకులోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. బీసీలకు పెద్ద పీట వేయడంతోపాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అత్యధికంగా ఉన్న సామాజిక వర్గం కాపులకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో గెలుపొందేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను అవినీతి లేకుండా అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంద్వారానే కుటుంబం తద్వారా ప్రాంతం, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల పరిషత్ అధ్యక్షులు రుద్రా ధనరాజు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.68 కోట్లు



హుండీల నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ హుండీల నగదు లెక్కింపు స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. లెక్కింపులో శ్రీవారికి విశేష ఆదాయం సమకూరింది. గత 19 రోజులకు నగదు రూపేణా స్వామికి రూ. 1,68,56,159 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 198 గ్రాముల బంగారం, 4.230 కేజీల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. లెక్కింపులోకి రాని పాత రూ. 1,000, రూ. 500 నోట్లు ద్వారా రూ. 12,500 లభించినట్టు చెప్పారు.

శివయ్యకు శ్రీపుష్ప యాగోత్సవం



విశేష పుష్పాలంకారాల్లో శివదేవుడు

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకుడిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జరిగిన విశేష కార్యక్రమాలతో స్వామివారి కల్యాణ మహోత్సవాలు ముగిశాయి. ఉదయం ఆలయాన్ని వివిధ రకాల సుగంధ భరిత పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం గర్భాలయంలో కొలువైన శివదేవుడికి అర్చకులు విశేష అభిషేకాలు జరిపారు. ఆ తరువాత అమ్మవార్లకు కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి అర్చకులు వేద మంత్రోచ్చరణలు, డోలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల శివనామస్మరణల నడుమ ద్వాదశ కోవెల ప్రదక్షిణలను అట్టహాసంగా జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు శ్రీపుష్ప యాగోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు.

నిబంధనల మేరకు ప్రాక్టికల్స్ నిర్వహించాలి



ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్ష

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్ బోర్డు నిబంధనలకు లోబడి జనరల్ విద్యార్థుల ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని ప్రయోగ పరీక్షల ఎగ్జామినర్లకు బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కే.చంద్రశేఖరబాబు సూచించారు. మంగళవారం స్థానిక సెయింట్ థెరిస్సా జూనియర్ కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టు లెక్చరర్లకు, ఎగ్జామినర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులపై ఏవిధమైన ఒత్తిడి లేకుండా ప్రయోగ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని చెప్పారు.

బీసీలకు అగ్రతాంబూలం

- శాసనమండలిలో 61 శాతం సీట్లు బీసీలకే
- ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలు బీసీలకే
- సముచిత స్థానం కల్పించారంటూ హర్షం





ఎమ్మెల్సీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్, జయమంగళ వెంకటరమణ

ఏలూరు (టూటౌన్): బీసీ వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంటూ బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంత వరకూ ఎవరూ చేయని విధంగా శాసన మండలికి అత్యధిక శాతం బీసీలను పంపించడం ద్వారా విప్లవం తీసుకువచ్చారంటూ జేజేలు పలుకుతున్నారు. ఇటీవల స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే, గవర్నర్ కోటాలో మొత్తం 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించగా వారిలో 11 మంది బీసీలే. మొత్తం స్థానాల్లో 61 శాతం బీసీలకు కట్టబెట్టడం ద్వారా సీఎం వైఎస్ జగన్ తన నిబద్ధత చాటుకున్నారని కితాబిస్తున్నారు. బీసీలకు పదవులను కట్టబెట్టి సామాజిక న్యాయానికి తెరదీసిన వైఎస్ జగన్ దేశ చరిత్రలోనే నిలిచి పోతారంటూ బీసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా బీసీలకు అత్యధిక పదవులను కట్టబెట్టడం ద్వారా సీఎం వైఎస్ జగన్ కొత్త చరిత్ర సృష్టించారని బీసీ సంఘాల నాయకులు కొనియాడుతున్నారు. తాజాగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ముగ్గురుకి ఎమ్మెల్సీ సీట్లు కేటాయించగా వారిలో ఇద్దరు బీసీలే. పశ్చిమగోదావరి జిల్లా నుంచి జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌కు స్థానిక సంస్థల కోటాలో, ఏలూరు జిల్లా నుంచి జయమంగళ వెంకటరమణకు ఎమ్మెల్యేల కోటాలో సీట్లు కేటాయించడం ద్వారా సీఎం జగన్ మరోసారి బీసీల పక్షపాతిగా ముద్ర వేసుకున్నారని చెబుతున్నారు.

బీసీలను ఓటు బ్యాంకుగా చూసిన టీడీపీ

టీడీపీకి బీసీలే బ్యాక్ బోన్ అంటూ మాటలు చెప్పి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే తమను వాడుకుని వదిలేశారంటూ బీసీ నాయకులు చెబుతున్నారు. ఈ కారణంతో బీసీలు క్రమంగా టీడీపీకి దూరం అవుతూ వచ్చారు. గత ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా వైఎస్సార్‌సీపీ వెంట నడిచారు. ఎన్నికలకు ముందు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏలూరులో బీసీ గర్జన నిర్వహించి తాము అధికారంలోకి వస్తే బీసీలకు సామాజిక న్యాయం చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. దానిని నిలబెట్టుకుంటూ బీసీలకు అగ్రతాంబూలం ఇస్తున్నారు. బీసీలు అంటే కేవలం బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ అనే విధంగా సీఎం వైఎస్ జగన్ అక్కున చేర్చుకున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హర్షణీయం



ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయం. ఇప్పటికే రాష్ట్రంలోని బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్న సీఎం వైఎస్ జగన్ బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారు. మొత్తం 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలు బీసీలకు ఇవ్వడం ద్వారా సీఎం తన వైఖరిని స్పష్టం చేశారు. బీసీలంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారు.

లక్కోజు రాజగోపాలాచారి, అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం

సామాజిక న్యాయానికి పెద్ద పీట



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు. స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే, గవర్నర్ కోటాలోని ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయం. మొత్తం 18 స్థానాల్లో 14 స్థానాలు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం ద్వారా సీఎం వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాలను అక్కున చేర్చుకున్నారు.

– డీవీ రామాంజనేయులు, రీజనల్ కో–ఆర్డినేటర్, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్

దేశ చరిత్రలోనే రికార్డు



ఎమెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం కల్పించగా.. దానిలో రెండు బీసీలకు ఇవ్వడం గర్వకారణం. శాసనమండలికి ఒకేసారి ఇంత మంది బీసీలను పంపడం ద్వారా ఆయన దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఈ విధమైన కేటాయింపులు జరగలేదు. బీసీలను అక్కున చేర్చుకున్న ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుంది.

– చిలకలపల్లి కట్లయ్య, రజక సంఘం అధ్యక్షుడు, ఉమ్మడి పశ్చిమగోదావరి

రాష్ట్రంలో బీసీ విప్లవం



వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బీసీల విప్లవం తీసుకువస్తున్నారు. గతంలో రాజ్యసభ సీట్లలో 50 శాతం బీసీలకు కేటాయించడం, తాజాగా ఎమ్మెల్సీ స్థానాల్లో 61 శాతం బీసీలకు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు. రాష్ట్ర చరిత్రలో ఇంతమంది బీసీలను శాసన మండలికి పంపడం ఇదే మొదటిసారి.

– ఉక్కుసూరి గోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు, అఖిల భారత యాదవ సంఘం

ఫలించిన 32 ఏళ్ల పోరాటం



దస్తావేజులను శేషగిరిరావుకు అందచేస్తున్న న్యాయమూర్తి ప్రకాష్

తాడేపల్లిగూడెం అర్బన్: ఒక భూమికి సంబంధించిన కేసులో బాధితుడు దాదాపు 32 ఏళ్ల తర్వాత విజయం సాధించారు. ఉంగుటూరు మండలం నారాయణపురానికి చెందిన అప్పసాని శేషగిరిరావు 1990లో తాడేపల్లిగూడెం మండలం పడాలకు చెందిన మహాదేవపట్టపు సుబ్బారావుకు చెందిన కొంత భూమిని కొనుగోలు చేశారు. అప్పుడు శేషగిరిరావు వయసు దాదాపు 67 ఏళ్లు.. శేషగిరిరావు కొనుగోలుకు సంబంధించి నగదును సుబ్బారావుకు అందచేశారు. నగదును తీసుకున్న సుబ్బారావు శేషగిరిరావు పేరిట భూమి రిజిస్ట్రేషన్‌కు నిరాకరించాడు. దీంతో శేషగిరిరావు 1990లో తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు వేశారు. భూమి కొనుగోలుకు సంబంధించిన నగదును వడ్డీతో సహా శేషగిరిరావుకు ఇవ్వాలని సుబ్బారావును కోర్టు ఆదేశించింది. నగదు చెల్లించేందుకు నిరాకరిస్తూ సుబ్బారావు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఆస్తి క్రయ దస్తావేజును రిజిస్ట్రేషన్ చేయించి శేషగిరిరావుకు అప్పగించాలని హైకోర్టు సుబ్బారావును ఆదేశించింది. ఆ తీర్పుపై సుబ్బారావు సుప్రీంకోర్టుకు వెళ్లారు. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ శేషగిరిరావుకు భూమిని అందచేయాలంటూ కేసును సుప్రీంకోర్టు తిరిగి హైకోర్టుకు పంపింది. హైకోర్టు ఆదేశాల మేరకు స్థిరాస్తి రిజిస్ట్రేషన్ చేయించి శేషగిరిరావుకు ఇవ్వాలని తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి సుబ్బారావుకు నోటీసులిచ్చారు. సుబ్బారావు స్పందించకపోవడంతో సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో భూమిని శేషగిరిరావు పేరిట రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను అప్పగించారు. వందేళ్లకు చేరువవుతున్నవేళ న్యాయం పొందానని శేషగిరిరావు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు వంక, కవురు నామినేషన్లు

- స్థానిక సంస్థల కోటాలో ఇంతవరకు ఒక్క నామినేషన్ దాఖలు
- పోటీకి సంబంధించి టీడీపీలో రాని స్పష్టత



నామినేషన్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: స్థానిక సంస్థల కోటా నుంచి శాసనమండలి సభ్యుల నామినేషన్ల పర్వం బుధవారం కీలక ఘట్టానికి చేరుకుంది. అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్ని ఇప్పటికే ప్రకటించగా ప్రతిపక్ష టీడీపీలో పోటీపై ఇంకా స్పష్టత రాలేదు. 85 శాతానికి పైగా స్థానిక సంస్థల స్థానాలకు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడంతో ఇద్దరు ఎమ్మెల్సీల గెలుపు లాంఛనం కానుంది. బుధవారం పార్టీ అభ్యర్థులు వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్‌లు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

27 వరకూ ఉపసంహరణకు గడువు

గురువారంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. అధికార పార్టీ సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ జిల్లాలో కీలక సామాజిక వర్గంగా ఉన్న బీసీ, కాపు వర్గాలకు చెందిన నేతల్ని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అభ్యర్థుల ఎంపికపై రెండు సామాజిక వర్గాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ నెల 16 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఇంతవరకు స్వతంత్ర అభ్యర్థిగా పాలకొల్లుకు చెందిన నల్లి రాజేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా ఎంఎస్ఎంఈ చైర్మన్ వంక రవీంద్రనాథ్, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ బుధవారం మధ్యాహ్నం ఏలూరులోని కలెక్టరేట్‌లో నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రెండు నియోజకవర్గాల నుంచి భారీ ర్యాలీ ఏర్పాటు చేశాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొంటారు. 24న నామినేషన్లు పరిశీలిస్తారు. 27 వరకు ఉపసంహరణ గడువు విధించారు.

ఐదు పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

వచ్చే నెల 13న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఐదు డివిజన్లల్లో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ బూత్‌ల్లో 1105 మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 48 మంది జడ్పీటీసీలు, 856 మంది ఎంపీటీసీలు, 180 మంది కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, 21 మంది ఎక్స్అఫీషియో సభ్యులు, 15 మంది శాసనసభ్యులు, ఇద్దరు ఎంపీలు, నలుగురు శాసనమండలి సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్‌ప్రక్రియ, 16న కౌంటింగ్ నిర్వహించి విజేతలకు డిక్లరేషన్ అందచేయనున్నారు. ప్రధాన ప్రతిపక్షం పోటీలో లేకపోతే ఎన్నిక లాంఛనం కానుంది.

వృద్ధురాలికి బాసటగా..

తల్లిని చూడని కొడుకు, కోడలికి జైలు శిక్ష



తీర్పు చెబుతున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ

నరసాపురం: నవమాసాలు కనిపెంచిన తల్లిని భారమనుకున్నాడు ఆ ప్రబుద్ధుడు. వయోభారంతో ఇబ్బంది పడుతున్న ఆమె బాగోగులు పట్టించుకోకపోవడంతో ఆ వృద్ధురాలు సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించింది. బాధ్యత మరిచి నిర్దయగా ప్రవర్తించిన కొడుకు, కోడలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కొడుకు, కోడలు తనను పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని నర్సాపురం పట్టణానికి చెందిన పుల్లూరి నాగమణి సీనియర్ సిటిజన్ సంక్షేమ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజకు ఫిర్యాదు చేసింది. మంగళవారం సబ్‌కలెక్టర్ తన కార్యాలయంలో ప్రత్యేక ట్రిబ్యునల్ కోర్టును నిర్వహించి తీర్పు ప్రకటించారు. తల్లిని చూడకుండా ఆమె ఇంటిలోనే ఉంటున్న కొడుకు, కోడలిని ఇల్లు ఖాళీ చేయాలని ఆదేశించారు. ఆ ఇంటి ద్వారా వచ్చే ఇద్దె ఇకపై తల్లికి మాత్రమే చెందాలని తీర్పునిచ్చారు. తల్లి ఆలనాపాలనా చూడకుండా దుర్మార్గంగా వ్యవహరించిన కొడుకు, కోడలికి రెండు వారాల జైలు శిక్ష విధించారు. చాలా కాలం తరువాత సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కోర్టు జైలు శిక్ష విధించడం ఇదే ప్రథమం. దీంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ సూర్యతేజ మాట్లాడుతూ వయోవృద్ధుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

● గడపగడపకు సంక్షేమం



మండవల్లి : మండలంలోని పసలపూడిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

డ్రాపవుట్ విద్యార్థులకు మరో అవకాశం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతూ వివిధ కారణాల వల్ల మధ్యలో మానేసిన విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్ణయం తీసుకుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం వృథా కాకుండా సార్వత్రిక పీఠం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు ఈ నెల 21 నుంచి 27 తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ప్రవేశ రుసుం చెల్లించవచ్చన్నారు. పరీక్ష ఫీజు మార్చి 1 నుంచి 7 లోపు చెల్లించవచ్చన్నారు. దగ్గరలోని జూనియర్ కాలేజీలో సంప్రదించాలని చెప్పారు.

వాహన తనిఖీలపై ప్రత్యేక దృష్టి



జీలుగుమిల్లిలో వాహన తనిఖీలు చేస్తున్న సీఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది

ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపడుతున్నామని, దీనివల్ల నేరాలను అదుపునకు, నేరస్తులను గుర్తించేందుకు అవకాశం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ తెలిపారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు సబ్ డివిజన్లు, కైకలూరు సర్కిల్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్లలోనూ రెండు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. ఈ నెల 19, 20 తేదీల్లో వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్, రాత్రివేళ వాహన చోదకులకు వాష్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. నేర నియంత్రణ, అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు దోహదం చేస్తాయని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 870 ఈ–చలాన్లు విధించామని ఎస్పీ తెలిపారు. మోటారు సైకిల్‌పై ప్రయాణించేవారు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్పీ కోరారు.

మారుతున్న చట్టాలకు అనుగుణంగా పనిచేయాలి

సుప్రీంకోర్టు ఆదేశాలు తప్పకుండా అమలు చేయాలని, మారుతున్న చట్టాలకు అనుగుణంగా పోలీస్ అధికారులు ఉద్యోగ నిర్వహణ చేయాలని ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ చెప్పారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు పోలీస్ సబ్ డివిజన్లలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... సామాజిక పరిస్థితులు, మారుతున్న చట్టాలకు అనుగుణంగా పోలీస్ అధికారుల విధి నిర్వహణ ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో చట్టాలను ఉల్లంఘిస్తే, అలసత్వం ప్రదర్శిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌బీ సీఐ వి.రవికుమార్, డీసీఆర్‌బీ సీఐ ఎం.సుబ్బారావు, జిల్లా న్యాయ సలహాదారు కే.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యేలా తీర్చిదిద్దాలి

జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యతను ఉపాధ్యాయులు స్వీకరించాలని జాయింట్ కలెక్టర్ పీ.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి పౌరుల్ని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్ది, దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తమలో దాగి ఉన్న సృజనాత్మకత, శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఉన్న అవగాహన విద్యార్థుల ప్రదర్శనల్లో కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చూపి విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్‌వీ రవిసాగర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని 28 మండలాలకు సోమవారం నుంచి జరుగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ముగిశాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆయా మండలాల నుంచి విద్యార్థులు ఐదు అంశాల్లో రూపొందించిన ప్రాజెక్టులు వారిలో ప్రతిభను చాటాయన్నారు. ఈ ఐదు అంశాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన పదిమందిని విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సీహెచ్ ఆర్ఎం చౌదరి, ఉప విద్యాశాఖ అధికారులు సేవియా, రామన్న దొర, ఎంఈఓ సచ్చీతి నరసింహమూర్తి, డీఐ డీ.సాంబశివరావు, డీసీఈబీ కార్యదర్శి ఏ.సర్వేశ్వరరావు, కస్తూరిబా స్కూల్ ప్రధానోపాధ్యాయిని జీ.సునీత తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో 28 మండలాల నుంచి 5 అంశాల్లో 108 ప్రాజెక్టులను ప్రదర్శించగా వారిలో ఒక్కో అంశం నుంచి ఇద్దరిని విజేతలుగా న్యాయనిర్ణేతలు ప్రకటించారు. విజేతలుగా నిలిచిన వారు ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడ లయోలా కాలేజ్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు.

క్లుప్తంగా

ఎమ్మెల్సీ స్థానానికి తొలి నామినేషన్ దాఖలు



ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్న నల్లి రాజేష్

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం తొలి నామినేషన్ దాఖలైంది. స్వతంత్ర అభ్యర్థిగా పాలకొల్లుకు చెందిన నల్లి రాజేష్ ఏలూరు కలెక్టరేట్‌లోని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.అరుణ్‌బాబుకు ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

బలివే మహాశివరాత్రి ఆదాయం రూ.35.71 లక్షలు

బలివే (ముసునూరు): మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బలివే రామలింగేశ్వరస్వామి ఆలయానికి రూ.35.71 లక్షల ఆదాయం లభించినట్లు ఈఓ టి.విశ్వేశ్వరరావు చెప్పారు. మంగళవారం ఉత్సవాల అధికారి నాగ సురేష్ ఆధ్వర్యంలో హుండీల సొమ్ములను లెక్కించారు. ప్రత్యేక, శీఘ్ర దర్శనాలు, అభిషేకాలు, విరాళాల రూపంలో రూ.12.86 లక్షలు, దుకాణాల నుంచి రూ.10.50 లక్షలు, కొబ్బరిచిప్పల ద్వారా రూ.2లక్షలు, హుండీల ద్వారా రూ.10.35 లక్షలు కలిపి మొత్తం రూ.35.71 లక్షల ఆదాయం లభించిందన్నారు.

ఎస్‌పీఎల్ క్రికెట్‌లో సత్తా చాటిన సీఆర్‌ఆర్

తొలిరోజు ఆరు జట్ల మధ్య రసవత్తర పోరు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ చాన్సలర్ నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్



సీనియర్ విభాగంలో గెలుపొందిన ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాల జట్టు

చేబ్రోలు (పొన్నూరు): సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) రీజనల్ స్థాయి జూనియర్స్, సీనియర్ పురుషుల క్రికెట్ పోటీలు గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన మూడు మ్యాచ్‌లలో ఆరు జట్ల మధ్య పోరు రసవత్తరంగా సాగింది. మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, వీటిని సమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడపై మక్కువ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాల అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లను గుంటూరు జిల్లా సాక్షి బ్రాంచ్ మేనేజర్ టి.గోపి పర్యవేక్షించారు.

Regional Sponsor APMDC APMDC FOUNDATION

SPL SAKSHI PREMIER LEAGUE

మొదటి మ్యాచ్‌లో కల్లం బోణీ..

రీజనల్ జూనియర్స్ విభాగంలో జరిగిన మొదటి మ్యాచ్ ఒంగోలు పేస్ డిప్లమో కాలేజీ, గుంటూరులోని కల్లం హరనాథరెడ్డి కాలేజ్ జట్ల మధ్య జరిగింది. కల్లం హరనాథరెడ్డి కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఒంగోలు పేస్ డిప్లమో కాలేజ్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. కల్లం హరనాథరెడ్డి కాలేజ్ బౌలర్ అవినాష్ 2 వికెట్లతో రాణించారు. అనంతరం 71 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కల్లం హరనాథరెడ్డి కాలేజ్ 9.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నందు ఎంపికయ్యారు. నందు బ్యాటింగ్‌లో 21 (3 ఫోర్లు, 1 సిక్స్) పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎంఎస్ బాలాజీ 2 వికెట్లతో సత్తా చాటారు.

ఉత్కంఠ పోరులో ఎస్ఆర్‌ఐ విజయకేతనం

రెండో మ్యాచ్ ఉమ్మడి కృష్ణా ఎస్ఆర్‌ఐ జూనియర్ కాలేజ్, నెల్లూరు వివేకానంద జూనియర్ కాలేజ్ జట్ల మధ్య ఉత్కంఠగా సాగింది. ఆద్యంతం మ్యాచ్ నువ్వా.. నేనా అన్నట్లు నడిచింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్ఆర్‌ఐ జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ ఇక్తాన్ సింగ్ 19 పరుగులు, ఎం.రూపేష్ 17 పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎస్‌కే వారీషా రెండు వికెట్లు తీశారు. అనంతరం 62 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన వివేకానంద జూనియర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 50 పరుగులకు ఆలౌటై 11 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఎస్ఆర్‌ఐ బౌలర్ ఎస్‌కే జాఫర్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు.

సీఆర్‌రెడ్డి ఘన విజయం

రీజనల్ సీనియర్స్ విభాగంలో జరిగిన మొదటి మ్యాచ్ ఏలూరులోని సీఆర్‌రెడ్డి, ఒంగోలులోని పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య ఏకపక్షంగా సాగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. సీఆర్‌రెడ్డి బ్యాట్స్‌మెన్‌లలో వి.గగన్ కుమార్ 20 పరుగులు, కె.నాగవెంకట్ 20 పరుగులతో రాణించారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు బౌలర్లలో కె.సాయి కుమార్ 2 వికెట్లతో సత్తా చాటారు. అనంతరం 70 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 27 పరుగులకు ఆలౌటై 43 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. సీఆర్‌రెడ్డి బౌలర్లలో ఎ.నిఖిల్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు. బుధవారం కూడా మ్యాచ్‌లు కొనసాగనున్నాయి.

SAKSHI సాక్షి SAKSHI DIGITAL MEDIA GROUP



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిఖిల్

నేడు జరిగే మ్యాచ్‌లు ఇవే

- జూనియర్స్ విభాగంలో ఏలూరు సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల వర్సెస్ గుంటూరు కల్లం హరనాథరెడ్డి కళాశాల
- రీజనల్ సీనియర్స్ ఫైనల్ మ్యాచ్
- నెల్లూరు ఎస్‌టీకేఆర్ వర్సెస్ ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల
- రీజనల్ జూనియర్స్ ఫైనల్ మ్యాచ్
- మొదటి మ్యాచ్ విజేత వర్సెస్ ఎస్ఆర్‌ఐ జూనియర్ కళాశాల జట్ల మధ్య

రైలు ఢీకొని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ఏలూరు టౌన్ / భీమడోలు: ఏలూరు రైల్వేస్టేషన్ పరిధిలోని భీమడోలు రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భీమడోలు రైల్వేస్టేషన్‌లో సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొంది. మృతుడు సుమారు 5.4 ఎత్తు, కోలముఖం, కాషాయ రంగు పొడవు చేతుల చొక్కా, ఎరుపురంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఏలూరు రైల్వే హెచ్‌సీ ఎస్.ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని వివరాలు తెలిసిన వారు 80740 55378 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని సంప్రదించాలని కోరారు.

అదృశ్యమైన విద్యార్థినులను తల్లిదండ్రులకు అప్పగింత

లింగపాలెం: ధర్మాజీగూడెం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల అదృశ్యం కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. ధర్మాజీగూడెంకు చెందిన ఈ విద్యార్థినులు స్థానిక బాలికల హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నారు. రోజులాగానే సోమవారం వీరు ఇంటి నుంచి హైస్కూల్‌కు వెళ్లారు. మధ్యాహ్న భోజనం సమయం నుంచి ఈ బాలికలు స్కూల్‌లో కనిపించలేదు. దీంతో హెచ్‌ఎం వీఎస్‌వీ శ్రీలక్ష్మి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై పి.చెన్నారావు కేసు నమోదు చేసి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం ఇద్దరు బాలికలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు మంగళవారం చెప్పారు. బాలికలు క్షేమంగా రావడంతో తల్లిదండ్రులు, హైస్కూల్ హెచ్‌ఎం ఊపిరిపీల్చుకున్నారు. పోలీసుల పనితీరును ప్రజలు అభినందిస్తున్నారు. ఇదిలా ఉండగా, విద్యార్థినుల అదృశ్యం కేసులో ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. యువకులు బాలికలను బైక్‌లపై వేరే ప్రాంతంలోని బంధువుల ఇళ్లకు తరలించినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

■ శనివారపు పేట, ZP హైస్కూల్ వెనుక తూర్పు ఫేసింగ్ 153 గజాలు గల 4 ఇండిపెండెంట్ బిల్డింగ్స్ & 60 గజాలు GF, 1st ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. 9502751745, 9030150502 [G-6263]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1197745]

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనపురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6047]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786685]

BUSINESS OFFER

■ HEALTHEEK కంపెనీవారు ఫార్మాన్యూట్ర, అగ్రి, హోమ్‌కేర్ ప్రొడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 7036980433 [G-781847]

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058 [H-792938]

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747 [G-11]

Wanted

■ చింతలపూడి జీహెచ్ మోటార్స్ (హీరో షోరూం) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్,మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 94915 94994 [P-1214654]

■ భీమవరం, పెదమిరం దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. జీతం : 10,200/- PF & ESI వీక్లీ హాఫ్. 8 గం॥ డ్యూటీ, సంప్రదించండి ✆ 95509 89842 [B-1226298]

■ VL Manufacturers నందు నెల్లూరు, రాజంపేట, అనంతపురం, తాడిపత్రి, పాలకొల్లులో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఆటోడ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. 8886076703, 9154011977 [G-6269]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190579]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781838]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q.5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999 [HA-999]

■ లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074 [HA-1019]

■ హైదరాబాద్‌లోని ఓల్డేజ్ హోంకేర్ కొరకు రెసి॥ లేడీ కేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ. 35-40) & ఆయాలు కావలెను. మంచి జీతం, ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్ : 9700006699, 7981467036 [H-793518]

■ భీమవరం ప్రముఖ హోటల్‌లో టిఫిన్స్, బిర్యానీ, చైనీస్, తందూరి, నార్త్ ఇండియన్స్, సౌత్ ఇండియన్స్ మాస్టార్లు జీతం:30,000 ఆపైన రిసెప్షనిస్టులు, బాయ్స్, సప్లయర్స్, జీ: 15,000 ఆపైన అనుభవాన్ని బట్టి. సంప్ర: 8886626276, 08816-222349 [P-696]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తేనె కన్నా తీయనైనది తెలుగు



తెలుగుభాష విశిష్టతను విద్యార్థులకు వివరిస్తున్న కల్వకొలను గంగాధరరావు

నూజివీడు: ప్రతి జీవికి భావ వ్యక్తీకరణకు వాడే ఒక శబ్ద భాష ఒకటుంటుందని, అదే మాతృభాష అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని రిటైర్డ్ తెలుగు ఆచార్యులు కల్వకొలను గంగాధరరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ట్రిపుల్ ఐటీలోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన మాతృభాషా దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాతృభాష తెలుగు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తేనెకన్నా తీయనైనది తెలుగ భాష అని, తెలుగును ఇటాలియన్ ఈస్ట్‌గా కూడా పిలుస్తారన్నారు. మాతృభాషను అమ్మ దగ్గర నుంచే నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్నప్పటికీ తెలుగును ఎంతమాత్రం మరిచిపోరాదన్నారు. పసిబిడ్డకు పంచె తల్లి లాలి మాటలు మదిలో చిరకాలం నిలిచి ఎన్నో భావాలకు పదాలను అందిస్తుందన్నారు. ఏభాషైనా ఆదరణ కోల్పోతే అంతరించి పోతుందని, అందుకే తెలుగును నిరంతరం మాట్లాడుతూ ఉండాలన్నారు. స్వరపేటిక, నాలుక, నాసిక, పెదవులకు పూర్తిస్థాయిలో పనికల్పించే పదునైన భాష తెలుగు అన్నారు. సాంకేతిక విప్లవంతో వచ్చి పడిన పరభాషా పదాలకు ప్రత్యామ్నాయ పదాలను తెలుగులోనే తెచ్చుకోవడానికి కృషి చేయాలన్నారు. డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాతృభాష గొప్పతనం మనకు అమ్మా అని పిలవడంలోనే తెలుస్తుందన్నారు. అవసరానికి ఎన్ని పరభాషలను నేర్చుకున్నప్పటికీ తెలుగు భాషను మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రదీప్‌కుమార్, డీన్ అకడమిక్స్ లక్ష్మణరావు, తెలుగు శాఖాధిపతి కె.వి జయభాను, తెలుగు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలిక మృతిపై డీఎస్పీ విచారణ



సోమవరంలో విచారణ చేస్తున్న డీఎస్పీ

నూజివీడు: చాట్రాయి మండలం సోమవరంలో రెండేళ్ల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బాలిక కేసుకు సంబంధించి ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు పోలవరం డీఎస్పీ లతాకుమారి మంగళవారం విచారణ నిర్వహించారు. గ్రామంలో 2020 సంవత్సరం డిసెంబర్ 2న తిరుమలగిరి లావణ్య (11) అనే బాలిక ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మరణానికి కొన్ని గంటల ముందు కూడా పనికి వెళ్లిన తల్లిదండ్రులతో ఫోన్‌లో చలాకీగా మాట్లాడిన బాలిక, వారు ఇంటికి వచ్చేసరికి చీరతో ఉరివేసుకున్నట్లుగా వేలాడుతూ విగతజీవిగా కనిపించింది. ఈ ఘటనపై అప్పట్లో చాట్రాయి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతవరకు ఈ కేసు మిస్టరీ వీడలేదు. పోలీసుల విచారణ తీరుపై బాలిక తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న బాలిక తల్లిదండ్రులు తిరుమలగిరి గోపి, పద్మ ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మకు స్పందనలో అర్జీని అందజేశారు. దీంతో ఎస్పీ వెంటనే స్పందించి విచారణ చేసి నివేదికను అందించాలని పోలవరం డీఎస్పీ లతాకుమారిని ఆదేశించారు. దీంతో డీఎస్పీ గ్రామంలో విచారణ చేశారు. బాలిక తల్లిదండ్రులు, ఆర్‌ఎంపీ, అనుమానితులను, ప్రభుత్వ వైద్యుల నుంచి స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశారు. దీనిపై నివేదికను జిల్లా ఉన్నతాధికారికి అందజేస్తానని డీఎస్పీ లతాకుమారి చెప్పారు.

రేషన్ బియ్యం పట్టివేత

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం దర్భగూడెం రేషన్ దుకాణంపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీని సీజ్ చేసి అందులో ఉన్న 115 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గిరిజన కార్పొరేషన్ రేషన్ డీలర్ ఆధ్వర్యంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి డీలర్‌తో పాటు మరొక నలుగురిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ శివరామకృష్ణ చెప్పారు.

భారతీయ స్టేట్ బ్యాంక్ | రీజనల్ ఆఫీస్, తాడేపల్లిగూడెం

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, దిగువ తెలిపిన బ్రాంచీల నందు తేది.24-02-2023, శుక్రవారం మధ్యాహ్నం 12 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

క్ర.సం.	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రాములలో	బకాయి రూ.లలో
		వేలం జరుగు ప్రదేశం: భారతీయ స్టేట్ బ్యాంక్, జంగారెడ్డిగూడెం బ్రాంచ్		
1	39206194233	[illegible], 3-11, [illegible], ప.గో.జిల్లా	50.00	1,61,392/-
		వేలం జరుగు ప్రదేశం: భారతీయ స్టేట్ బ్యాంక్, పెదతాడేపల్లి బ్రాంచ్		
1	39192339147	[illegible], తాడేపల్లిగూడెం	36.87	1,25,206/-
		వేలం జరుగు ప్రదేశం: భారతీయ స్టేట్ బ్యాంక్, పోలవరం బ్రాంచ్		
1	40771718254	పొట్ల వీరయ్య, గార్లగొంది, గుంజవరం, పోలవరం, ప.గో.జిల్లా	18.62	62,962/-
2	40771773225	పొట్ల వీరయ్య, గార్లగొంది, గుంజవరం, పోలవరం, ప.గో.జిల్లా	19.98	62,982/-
3	39231830065	[illegible], పోలవరం, ప.గో.జిల్లా	100.00	3,47,976/-
		వేలం జరుగు ప్రదేశం: భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్.పి.రోడ్ బ్రాంచ్, తణుకు		
1	40622633406	[illegible], ప.గో.జిల్లా	7.99	5,971/-
		వేలం జరుగు ప్రదేశం: భారతీయ స్టేట్ బ్యాంక్, సిద్ధాంతం బ్రాంచ్		
1	39228539047	[illegible], సిద్ధాంతం, పెనుగొండ మం.	14.98	57,000/-
2	39198961334	నాగరాజు [illegible], 2-130, [illegible], ప.గో.జిల్లా	29.99	85,502/-
3	39199397409	నాగరాజు [illegible], 2-130, [illegible], ప.గో.జిల్లా	24.99	76,108/-
		వేలం జరుగు ప్రదేశం: భారతీయ స్టేట్ బ్యాంక్, సజ్జాపురం బ్రాంచ్, తణుకు		
1	39818747456	[illegible], తణుకు మం.,	5.52	25,618/-
2	40474636811	[illegible], తణుకు మం.	19.78	74,179/-

షరతులు-నిబంధనలు : 1) వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/- ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. [illegible]

తేది : 21.02.2023 సం/-రీజనల్ మేనేజర్, తాడేపల్లిగూడెం

यूनियन बैंक Union Bank of India Andhra Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.10.03.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వ్ ధర వివరములు దిగువ తెలుపబడినవి.

బుధవారం మార్కెట్ బ్రాంచ్ ఫోన్ నెం.08816-234189

1) ఋణగ్రహీత పేరు : కుమారి కనుమూరి రమా దేవి, తండ్రి. పి. భాస్కర రాజు, డోర్ నెం.3-6, సుల్లలమ్మవీధి, పెన్నాడ, పాలకోడేరు మండలం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. హామీదారు : శ్రీ రుద్రరాజు గోపాల కృష్ణమ రాజు, తండ్రి. సూర్యనారాయణ రాజు, డోర్ నెం.4-46, తూర్పు వీధి, యండగండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : రూ.29,97,406.58 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం నందలి, పెన్నాడ గ్రామము యొక్క దగ్గరలోని డోర్ నెం.3-13 తో గల ఆర్.ఎస్.నెం.174 వ గల మొత్తము 266.14 చ॥గ॥లు లేదా 221 చ॥మీ॥లు విస్తీర్ణంతో ఉన్న స్థలము కుమారి కనుమూరి రమాదేవి, తండ్రి. పి. భాస్కరరాజు పేరున ఉన్న (రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.153/2015 తేది.24.01.2015 నందు పై ఆస్తి పూర్తి వివరములు చెప్పిన ప్రకారం) ఆస్తి హద్దులు : ఐటమ్ నెం.1 హద్దులు : 253.89 చ॥గ॥లు : ఉత్తరం : పెన్మెత్స వెంకట సత్యనారాయణ రాజు యొక్క స్థలం 52-4 అ॥లు, దక్షిణం : పెన్మెత్స రామరాజు, మంతెన రంగరాజు యొక్క ఇల్లు 50-8 అ॥లు, తూర్పు : దండు సుబ్బరాజు, దండు కాశి విశ్వనాథ రాజు యొక్క స్థలం 43-9 అ॥లు, పడమర : పెన్మెత్స భాస్కర ఫణి వర్మ యొక్క స్థలం 45-0 అ॥లు. ఐటమ్ నెం.2 హద్దులు : 49 చ॥గ॥లు : ఉత్తరం : 10 అ॥ల ఉమ్మడి దారి 10-0 అ॥లు, దక్షిణం : ఉమ్మడి దారి 10-0 అ॥లు, తూర్పు : పెన్మెత్స భాస్కర ఫణి వర్మ యొక్క స్థలం 45-0 అ॥లు, పడమర : భూపతి రాజు రామ రాజు యొక్క గోడ 46-5 అ॥లు.
రిజర్వు ధర : రూ.14,25,200/- ధరావత్తు : రూ.1,42,520/-

2) ఋణగ్రహీత : శ్రీ మాదిరెడ్డి మురళీ కృష్ణ, తండ్రి : మాదిరెడ్డి బాపిరాజు డి.నెం.12-5-3/5, ఆర్‌కెపిహెచ్ వీధి, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా, ఆం.ప్ర. హామీదారు : శ్రీ ఆచంట లక్ష్మణరావు, తండ్రి : సోమయ్య, డి.నెం.12-5-9, రామకృష్ణ పరమహంస వీధి, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : రూ.47,29,406.63 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపల్ ఏరియా యొక్క ప్రస్తుత వార్డు నెం.32 మరియు పాత వార్డు నెం.1, కడకట్ల గ్రామము వద్దగల పాత ఆర్ఎస్ నెం.19 మరియు సవరణ సర్వే నెం.266గా యున్న దగ్గరలోని డోర్ నెం.1-42-7తోగల లేఅవుట్ ప్లాను ఎల్‌పి నెం.98/86 ప్రకారం చెప్పిన ప్లాటు నెం.1 మరియు ప్లాటు నెం.2 నందలి మొత్తము 1073.75 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలములోని దక్షిణము భాగమున గల పడమర వైపుగాయున్న 313 చ॥గ॥లు విస్తీర్ణంతోఉన్న ఖాళీ నివాస స్థలం మాదిరెడ్డి మురళీ కృష్ణ, తండ్రి : బాపిరాజు గారి పేరు ఉన్నది. హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.1 యొక్క స్థలం, దక్షిణం : ప్లాటు నెం.3 యొక్క స్థలం తూర్పు : ప్లాటు నెం.1 & 2 యొక్క మిగిలిన స్థలం, పడమర : లేఅవుట్ రోడ్.
రిజర్వు ధర : రూ.62,60,000/- ధరావత్తు : రూ.6,26,000/-

3) ఋణగ్రహీత పేరు : శ్రీ మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, భర్త: మంతెన రవివర్మ, డి.నెం.6-93/2, మునుసూబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, ప॥గో॥జిల్లా, ఆం.ప్ర.హామీదారుడు : శ్రీ మంతెన రవివర్మ, తండ్రి: మంతెన రాజాంరాజు, డి.నెం.6-93/2, మునుసూబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, ప॥గో॥జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : రూ.20,31,570.00/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., ప॥గో॥జిల్లా, ద్వారకాతిరుమల మండలం, కొమ్మర సౌత్ గ్రామం వద్ద ప్లాట్ నెం.39 క్రింద ఆర్.ఎస్.నెం. 4/2ఎ1, 4/2ఎ2, 4/2ఎ3, 4/2ఎ4, 4/2ఎ5, 4/2ఎ6, 4/2ఎ7, 4/2ఎ8, 4/2ఎ9, 4/2ఎ10, 4/2ఎ11, 4/2ఎ12, 4/2ఎ13, 4/2ఎ14, 4/2ఎ15, 4/2ఎ16, 4/2బి, 4/2సి1, 4/2సి2, 4/2సి3, 4/2సి4, 4/2సి5, 4/2సి6, టి.ఎల్.పి.నెం.126/2013/ఆర్‌లో 220లో చ॥గ॥ల ఆస్తి శ్రీ మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి: సత్యనారాయణ రాజు పెనుమత్స గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.40, దక్షిణం : ప్లాటు నెం.38, తూర్పు : 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.22.
రిజర్వు ధర : రూ.9,90,000/- ధరావత్తు : రూ.99,000/-

4) ఋణగ్రహీత : శ్రీ పెన్మెత్స భాస్కర ఫణివర్మ, తండ్రి: శ్రీనివాసరాజు, డి.నెం.3-6, సూలాలమ్మ వీధి, పెన్నాడ గ్రామం, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా, ఆం.ప్ర. హామీదారుడు: శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణం రాజు, తండ్రి : రంగరాజు లేటు, డి.నెం.2-155, యెండగండి, ప॥గో॥జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : రూ.30,27,160.58 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., ప॥గో॥జిల్లా, పాలకోడేరు మండలం, పెన్నాడ గ్రామం, డి.నెం.3-13 సమీపంలో ఆర్.ఎస్.నెం.174లో మొత్తం 314-6 చ॥గ॥ల స్థలం లేదా 261 చ॥మీ॥లు శ్రీ పెన్మెత్స భాస్కర ఫణివర్మ, తండ్రి: శ్రీనివాసరాజు గారి పేరున ఉన్నది. హద్దులు: 1వ ఐటమ్ 302.35 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : పెన్మెత్స నరసింహా రాజు గారి స్థలము, దక్షిణం : మంతెన గంగరాజు గారి ఇంటి స్థలము, తూర్పు : కనుమూరి రమాదేవి గారి స్థలము, పడమర : 2వ ఐటమ్ యొక్క ఉమ్మడి మార్గము. 2వ ఐటమ్ 49 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు: ఉత్తరం : 10 అడుగులు ఉమ్మడి మార్గము, తూర్పు : 1వ ఐటమ్ యొక్క పెద్ద, దక్షిణం : ఉమ్మడి మార్గము, పడమర : భూపతి రాజు రామరాజు గారి గోడ.
రిజర్వు ధర : రూ.31,50,600/- ధరావత్తు : రూ.3,15,060/-

5) ఋణగ్రహీత పేరు : శ్రీమతి తిరుమల భవాని, భర్త : రామాంజనేయులు, డి.నెం.2-164/4, కాళీపట్నం గ్రామం, రంగా స్టాట్యూ సెంటర్, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. హామీదారులు : 1) శ్రీమతి లక్కు సత్యకుమారి, భర్త : శ్రీనివాస రావు, డి.నెం.25-45, కొత్తకాయలతిప్ప గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ అకుల సత్యనారాయణ, తండ్రి : గంగాజలం, డి.నెం.2-166, కొత్తతోట గ్రామం, ముత్యాలపల్లి, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : రూ.27,82,191.00/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామం, డి.నెం.2-168 దగ్గర, ఆర్.యస్.నెం.5/7 లోని సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ 0.85 సెంట్లుతోగల ఎ.0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీమతి తిరుమల భవాని, తండ్రి : ఎ.సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : అమ్మకందారుని మిగిలిన ఆస్తి, తూర్పు : రోడ్, దక్షిణం : 12" వెడల్పు రోడ్డు, పడమర : మిస్సమ్మ హాస్పటల్.
రిజర్వు ధర : రూ.59,24,000/- ధరావత్తు : రూ.5,92,400/-

భీమవరం UBI బ్రాంచ్ ఫోన్ : 08816-229203, 223584

6) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి ద్వారంపూడి రాధ భర్త : శ్రీనివాస రెడ్డి, డి.నెం.17/3/25, 3వ అంతస్తు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ విగ్రహం దగ్గర, భీమవరం-534201. హామీదారులు : శ్రీ ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి, డి.నెం.17/3/25, 3వ అంతస్తు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ విగ్రహం దగ్గర, భీమవరం-534201. బకాయి మొత్తం : రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, అత్తిలి మండలం, కంచుమర్రు గ్రామం, ఆర్ఎస్ నెం.173/24లో ఉన్న మొత్తం 720 చ॥గ॥లలో 702 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త : శ్రీనివాస రెడ్డి గారి పేరున గలదు హద్దులు : తూర్పు : కలిదిండి జగన్నాథరాజు మరియు రామ కృష్ణ రాజు సోదరులకు చెందిన ఆస్తి, పడమర: వీలనాల వీరారెడ్డి & కొత్తపల్లి పర్రాల రాజు గార్ల ఆస్తి, ఉత్తరం : రోడ్, దక్షిణం : పెన్మెత్స ఇంద్రనీలమ్మ & పెన్మెత్స రామభద్ర రాజు గార్ల ఆస్తి.
రిజర్వు ధర : రూ.42,30,000/- ధరావత్తు : రూ.4,23,000/-

7) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీ పదాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, తండ్రి : పి.వెంకట రెడ్డి, డి.నెం.45-44-6, ఫ్లాటు నెం.502, 80 అ.లు రోడ్డు, మహారాణి పార్లర్ దగ్గర, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. హామీదారు : శ్రీమతి పదాల సరళ, భర్త : పదాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, డి.నెం.45-44-6, ఫ్లాటు నెం.502, 80 అ.లు రోడ్డు, మహారాణి పార్లర్ దగ్గర, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. బకాయి మొత్తం : రూ.52,75,513.21 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : జివిఎంసి విశాఖపట్నం పరిధిలోని, అక్కయ్యపాలెం, మహారాణి పార్లర్ దగ్గర, పట్టా నెం. 3, 4, సర్వే నెం.53, 53/1 భాగములలోని ప్లాటు నెం.లు 13 భాగం, 13ఎ, 13బి, 130సి, డి.నెం.45-45-5 గా గల 800 చ.గ.లు రెసిడెన్షియల్ స్థలము మొత్తం విస్తీర్ణంలో గల యమ్‌యస్‌ఆర్ గ్రాండ్ రెసిడెన్సీ నందు 35 చ.గ.లు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా స్థలముతో నాల్గవ అంతస్తులోని ఫ్లాటు నెం.502 యావదాస్తి సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడి శ్రీమతి పదాల సరళ, భర్త : పదాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారి పేరున కలదు. స్థలమునకు హద్దులు : ఉత్తరం : మంగమ్మ గారికి చెందిన ఇల్లు & ఇతరులు, దక్షిణం : 80 అ.లు రోడ్డు, తూర్పు : పి.శ్రీరాములు గారి ఇల్లు, పడమర : గెడ్డ. ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాటు నెం.503.
రిజర్వు ధర : రూ.45,02,000/- ధరావత్తు : రూ.4,50,200/-

ఇ-వేలం తేది మరియు సమయం: 10.03.2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 21.02.2023, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా